త్రిపుర భైరవి రూపంలో చండీమాత



ఆశ్వీయుజ బహుళ పక్షమి ద్వాదశి తిథిని పురస్కరించుకుని ఆది వారం కటక్ చండీ అమ్మవారు త్రిపురభై రవి అవతారంలో భక్త లకు దర్శనమిచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని శక్తిపీఠాల్లో తల్లులకు షోడశోపచార పూజలు కొనసాగుతున్నాయి.

–న్యూస్‌టుడే, భువనేశ్వర్

ఉత్పత్తులు, ఎగుమతుల్లో

అగ్రగామి కావాలి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఉత్పత్తులు, ఎగుమతుల్లో రాష్ట్రం అగ్రగామి కావాలన్న ధ్యేయంతో ప్రభుత్వం కార్య క్రమాలు అమలు చేస్తున్నట్లు వాణిజ్య, రవాణా, ఉక్కు గనులశాఖ మంత్రి బిభూతి భూషణ్ జెనా చెప్పారు. శనివారం రాత్రి భువనేశ్వర్‌లో ఒక టీవీ ఛానెల్ వాణి జ్యవేత్తల సదస్సు నిర్వహించింది. ముఖ్యవక్తగా పాల్గొన్న బిభూతి మాట్లాడుతూ... 'వికసిత్ ఒడిశా-2036' విజన్ డాక్యుమెంట్ రూపకల్పన జరుగుతోందని, ఇది అమలు జరిగిన తరువాత రాష్ట్ర ప్రగతి రథచక్రాలు పరుగులు తీస్తాయన్నారు. ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ ముఖ్యఅతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో ఒడిశా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. వాణిజ్య రంగంలో రాణించిన వారికి సత్కరించారు.

వాణిజ్యవేత్తలతో ప్రభాతి, బిభూతి

ఉత్తమ పర్యాటక ప్రాంతంగా మనియబంద

చేనేత రంగంలో దక్కించుకున్న అవకాశం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆ శాఖ ఉత్తమ పర్యాటక అవా ర్డులు ప్రకటించింది. దేశవ్యాప్తంగా 30 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 991 దరఖాస్తులు మంత్రిత్వశాఖకు అందాయి. వీటిలో 36 గ్రామాల్లో ఎనిమిది అంశాలకు సంబంధించి ఎంపిక జరిగింది. మన రాష్ట్రం నుంచి కటక్ జిల్లా బాదంబ తహసీల్ ఫరిధి మనియబంద గ్రామం ఉత్తమ పర్యాటక ప్రాంతంగా అవార్డు పొందింది. దీనిపై ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి ఎక్స్ వేదికగా స్పందిస్తూ... ప్రతిష్టాత్మక అవార్డు సొంతం చేసుకున్నందుకు గ్రామస్థులకు అభి నందనలు తెలిపారు. దీంతోపాటు బౌద్ధ మత గ్రామంగా మనియబంద పేరు పొందింది. గ్రామంలో ఎనిమిది బుద్ధుని మందిరాలు ఉండడం గమనార్హం. ఇక్కడ 688 మంది చేనేత కార్మికులు ఉండగా, వీరి వద్ద 624 మగ్గాలు ఉన్నాయి. మనియబంద చేనేత చీరకు భౌగోళిక గుర్తింపు కోసం ఇటీవల దర ఖాస్తు చేసుకున్న నేపథ్యంలో ఈ అవార్డు దక్కడం దానికి మరింత ఊతమిస్తుందన్న అభి ప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అవార్డు అందజేస్తున్న అతిథులు

గ్రామంలో మగ్గంపై నేస్తున్న చేనేత కార్మికుడు

పాడి రైతులకు తీపికబురు

మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న మంత్రి పృథ్వీరాజ్

కామధేను పథకానికి ఆమోదం తెలిపిన మంత్రివర్గం

రూ.1423 కోట్లతో ఐదేళ్ల పాటు అమలుకు నిర్ణయం

సీఎం మోహన్ మాఝి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో పాల్గొన్న మంత్రులు

రాయగడ పట్టణం, భువనేశ్వర్, న్యూస్‌టుడే

రాష్ట్రంలో పాడి రైతులకు తీపికబురు అందింది. కామధేను పథకానికి శనివారం మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ఆర్థిక సంవత్సరం నుంచి ఐదేళ్ల పాటు అమలుకానున్న దీనికి రూ.1,423 కోట్ల బడ్జెట్‌ను కేటాయించారు. ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి అధ్యక్షతన జరిగిన మంత్రి వర్గ సమావేశంలో ఈమేరకు నిర్ణయించారు. అనంతరం న్యాయ శాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ పథకంతోపాటు మరో ఆరు ప్రతిపాదనలను మంత్రివర్గం ఆమోదించింది. 2024-25 నుంచి 2028-29 వరకు అమలుకానున్న కామధేను కోసం రూ. 1423. 47 కోట్లను కేటాయించారు. రాష్ట్రంలో పాల ఉత్పత్తిని పెంచడం లక్ష్యంగా ప్రవేశ పెట్టిన ఈ పథకం ద్వారా 15,47,837 మంది రైతులకు లబ్ధి చేకూర నుంది. ఒడిశా ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ, నియమావళి, 2016 నిబంధన 4(6) సవరణకు సమావేశంలో ఆమోదించినట్లు హరిచందన్ పేర్కొన్నారు. దీని ద్వారా ప్రైవేటు డీలర్ల స్థానంలో సంస్థాగత డీలర్లను 2026 మార్చి 31 వరకు భర్తీ చేసేందుకు వీలు కల్పించినట్లు ఆయన వెల్లడించారు.

6 లక్షల మందికి ప్రోత్సాహక లబ్ధి

వివిధ కేటగిరీల వారీగా కామధేను పథకం పాడిరైతులకు లబ్ధి చేకూరనున్నట్లు పేర్కొన్న ప్రభుత్వం పాల సహకార సంస్థ (డీసీఎస్)లో భాగస్వామ్యులుగా ఉన్న 6 లక్షల మందికిపైగా రైతులకు నగదు ప్రోత్సాహకాలు అందనున్నట్లు వెల్లడించింది. ఇందుకోసం రూ. 166. 43 కోట్ల బడ్జెట్‌ను కేటాయించనున్నారు.

దీంతోపాటు మిగతా కేటగిరిల్లో బడ్జెట్ కేటాయింపు వివరాలిలా ఉన్నాయి

కేటగిరి	బడ్జెట్ (రూ.కోట్లలో)
గోపాలన్	476.00
దూడల పెంపకం	216.09
పశుగ్రాసం, మేత ఉత్పత్తి పెంపునకు	200.68
గోసంపద్ బీమా యోజన	187.42
పాడి రైతుల ప్రోత్సాహకం	166.43
గేదెల ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అభివృద్ధి	110.23
పాల కేంద్రాల బలోపేతం	41.10
ఓంఫెడ్ మద్దతుకు	25.52

త్వరలో కార్పొరేషన్ అధ్యక్షుల నియామకాలు: సామల్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఖాళీగా ఉన్న కార్పొ రేషన్‌లు, బోర్డుల అధ్యక్షుల నియామకాలు చేపడతా మని, అర్హతలున్నవారికే ఈ పదవులు ఇస్తామని భాజపా రాష్ట్ర శాఖ అధ్యక్షుడు మన్మోహన్ సామల్ చెప్పారు. ఆదివారం భద్రక్‌లో ఆయన విలేకరులతో మాట్లా డుతూ.. అధ్యక్షుల నియామకాలకు సంబంధించి మంత్రులు, పార్టీ నాయ కత్వం పరిశీలిస్తోందన్నారు. ఆయా రం గాల్లో సమర్థత, అనుభవం, విద్యార్హతలు న్నవారినే నియమిస్తారని చెప్పారు.

9న 40 లక్షల మందికి 'సుభద్ర' మొత్తాలు: ప్రభాతి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: సుభద్ర యోజనకు ఈ నెల 17న ప్రధాని నరేంద్రమోదీ భువనేశ్వర్‌లో శుభారంభం చేశారు. అదేరోజు 25 లక్షల 11 వేల మంది మహిళల ఖాతాలో రూ.5 వేలు చొప్పున జమ చేసినట్లు ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ చెప్పారు. ఆదివారం భువనేశ్వర్‌లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. అక్టో బరు 9న మయూర్‌భంజ్ జిల్లా బరిపదలో ఏర్పాటయ్యే కార్యక్రమంలో ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి మరో 40 లక్షల మందికి మొత్తాలు విడుదల చేస్తారని చెప్పారు. ఇంతవరకు 97 లక్షల మంది మహిళలు దరఖాస్తు చేశారన్నారు. కేవైసీ చేసిన వారందరికీ చెల్లింపులు జరుగుతాయ న్నారు. అక్టోబరు 7 వరకు దరఖాస్తులు చేసుకున్నవారికి సుభద్ర పథకం కింద సొమ్ము వారి బ్యాంకు ఖాతాల్లో జమవుతుం దన్నారు. జమ కానివారికి మూడో విడతలో సొమ్ము బదిలీ చేయనున్నామన్నారు. దర ఖాస్తు చేసినవారంతా కేవైసీ చేశారా? అన్నది పరిశీలిస్తున్నామని, దీనివల్ల ఒకే సారి అందరికీ సొమ్ము బదిలీ సాధ్యం కావడం లేదన్నారు. మార్చి 8 అంతర్జా తీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రెండో వాయిదా సొమ్ము అందరికీ ఒకేసారి విడుదలవుతుందని ప్రభాతి చెప్పారు.

అతిసారంతో ఒకరి మృతి

నవరంగపూర్, న్యూస్‌టుడే: అతిసారం బారిన పడిన ఓ వ్యక్తి బస్సు ప్రయాణంలో మృతి చెందాడు. ఐఐసీ దీపక్ ప్రధాన్ తెలి పిన వివరాల ప్రకారం... నవరంగపూర్ జిల్లా పపదహండి సమితి మాఝిగూడ పంచాయతీ నువాగూడ గ్రామానికి చెందిన దేవేంద్ర కుమార్ (21) వారం రోజుల క్రితం హైదరాబాద్‌లో పని చేసేందుకు వెళ్లాడు. రెండు రోజుల కిందట అతిసారం బారిన పడ్డాడు. స్నేహితులతో కలిసి శనివారం స్వగ్రామానికి తిరిగి వస్తుండగా మృతి చెందాడు. మిత్రులు ఆటోలో ఊరికి తెచ్చారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

దేవేంద్ర మృతదేహం

అ'పూర్వ' కలయిక

బ్రహ్మపురలోని పురాతన సిటీ ఉన్నత పాఠశాలలో తెలుగు మాధ్యమంలో 1986వ సంవత్సరం పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సంఘం వార్షికోత్సవాన్ని ఆదివారం నగరానికి సమీ పంలోని మొహురి కాళువలో నిర్వహించారు. ఇందులో బ్రహ్మపురతోపాటు రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాల నుంచి పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొని రోజంతా ఉత్సాహంగా గడిపారు.

–న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

6న బంగాళాఖాతంలో అల్పపీడనం?

దసరా వేడుకలపై వరుణుడు నీళ్లు చల్లే అవకాశం

గోపాలపూర్, న్యూస్‌టుడే: పశ్చిమకేంద్ర బంగాళాఖాతంలో అక్టోబరు 6న అల్పపీడనం ఏర్పడే సూచ నలు ఉన్నాయని వాతావరణ అధ్యయన శాఖ (ఐఎండీ) ప్రాథమికంగా అంచనా వేసింది. గోపాల్‌పూర్ ఐఎండీ అధికారి కె.ఎస్.మూర్తి ఆదివారం 'న్యూస్‌టుడే' మాట్లాడుతూ అల్పపీడనానికి సంబంధించి అధ్యయనం జరుగుతోందన్నారు. ఇది 10వ తేదీ వరకు రాష్ట్రంపై ప్రభావం చూపే సూచనలున్నాయ న్నారు. ఏ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయన్న దానిపై 4వ తేదీన చెప్పగలుగుతామన్నారు. 3 వరకు రాష్ట్రంలో పొడి వాతావరణం కొనసాగుతుందన్నారు. అక్టోబరులో బంగాళాఖాతంలో ఏర్పడే పీడనాలు బలం పుంజుకునే అవకాశాలు ఎక్కువ. ఈ నేపథ్యంలో పొంచి ఉన్న విపత్తు దసరా వేడుకలను ప్రభా వితం చేసే పరిస్థితి లేకపోలేదు.

తెలుగు ప్రముఖుడు మోణింగి లక్ష్మీనారాయణ కన్నుమూత

భౌతికకాయంపై పుష్పాలుంచి నివాళి. మోణింగి లక్ష్మీనారాయణ (పాత చిత్రం)

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపురలోని పార్కు వీధికి చెందిన తెలుగు ప్రము ఖుడు, వ్యాపారవేత్త మోణింగి లక్ష్మీనారాయణ (78) కన్నుమూశారు. అనారోగ్యంతో విశాఖ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శనివారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. ఆదివారం ఉదయం అంబులెన్స్‌లో భౌతికకాయాన్ని తెచ్చారు. బ్రహ్మపుర లోని పార్కు వీధిలోని ఇంట్లో బంధువుల అంతిమ దర్శనానికి ఉంచారు. నగరంలోని వివిధ తెలుగు సంస్థల ప్రతినిధులు, వ్యాపారులు ఆయన భౌతికకాయంపై పుష్పాలుంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం నగరంలోని శ్మశానంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన భార్య మోణింగి కామేశ్వరి ఆంధ్ర మహిళా సమాజం అధ్యక్షురాలు కావడం గమనార్హం.

మాట్లాడుతున్న డాక్టర్ రమేష్‌చంద్ర చ్యవుపట్నాయక్. హాజరైన మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు

బిజద సన్నాహక సమావేశం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బిజద గంజాం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అత్యవసర సన్నాహక సమా వేశం ఆదివారం సాయంత్రం జరిగింది. రైల్వే స్టేషన్ రోడ్డులోని ప్రభుత్వ ప్రత్యేక అతిథి భవనం సమావేశ మందిరంలో నిర్వహించిన దీనికి ఆ పార్టీ జిల్లా అధ్య క్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రమేష్‌చంద్ర చ్యవుపట్నా యక్ అధ్యక్షత వహించారు. వచ్చే నెలలో గంజాం జిల్లాలో రెండు విడతల్లో బిజద పాదయాత్ర నిర్వహిం చాలని, జిల్లాలోని సమితులు, ఎన్ఏసీ, పురపాలక సంఘం, సంస్థల్లో ఈ కార్యక్రమం చేపట్టాలని తీర్మానిం చారు. అక్టోబరు 9 నుంచి డిసెంబరు 9వ తేదీ వరకూ రెండు నెలలపాటు జిల్లాలో సభ్యత్వ సేకరణ చేపట్టా లని మరో తీర్మానం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు మంజులా స్వయిన్, సూర్యమణి భైద్య, శ్రీకాంత్ సాహు, పూర్ణచంద్ర స్వయిన్, నందినీ దేవి, బీఈఎంసీ మేయరు సంఘమిత్ర దొళాయి, పలువురు బిజద నాయకులు పాల్గొన్నారు.

డిప్తీరియా వ్యాధితో విద్యార్థి కన్నుమూత

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: మల్కా న్‌గిరి జిల్లా కలిమెల సమితి చిత్రాంగపల్లి పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థి డిప్తీరియాతో మృతి చెందాడు. వివ రాల్లోకి వెళ్తే... సెప్టెం బరు 18న చిత్రాంగ పల్లి పాఠశాలలో విద్యార్థి శిబుమడ్కామి అనారోగ్యానికి గురవడంతో కలిమెల ఆరోగ్య కేంద్రంలో చేర్చారు. మెరుగైన వైద్యం కోసం కొరాపుట్ సహిద్ లక్ష్మణ్ నాయక్ ఆసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ మృతి చెందాడు. సెప్టెంబరు 20వ తేదీన ఆ పాఠ శాలలో మరో ముగ్గురు అనారోగ్యం బారిన పడడంతో స్థానిక ఆసుపత్రిలో చేర్చి పరీక్షించగా ఇద్దరికి వ్యాధి లేదని నిర్ధారణ అయింది. పింకు మాఢి అనే విద్యార్థికి డిప్తీరియా సోకినట్లు తేలింది. పింకును కొరాపుట్ ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. బడిలో మరో ఎని మిది మంది రక్తనమూనాలు సేకరించి కొరాపుట్ ఆసుపత్రికి పంపారు. చిత్రాంగపల్లి బడిలో విద్యార్థులకు కొరాపుట్ నుంచి వచ్చిన వైద్య బృందం పరీక్షలు చేస్తోంది. వ్యాధి ఎలా వ్యాప్తి చెందిందో అని పరిశీలిస్తున్నారు.

కలిమెల ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న విద్యార్థులు

దసరాకు సినిమా పండగ

నాలుగు చిత్రాలు విడుదల

కర్మ చిత్ర గోడపత్రిక

ఖోకాభయి తుమొ పయి గోడ పత్రిక

భువనేశ్వర్, న్యూస్‌టుడే

చిత్రీకరణ తగ్గిపోయి ఒడియా సినీ ప్రేక్షకులు నిరు త్సాహం పడుతున్న వేళ దసరా ఉత్సవాలకు నాలుగు చిత్రాలు విడుదల అవుతున్నాయి. చాలా రోజుల తరు వాత ఈ సీజన్‌లో ఒకేసారి 4 ఒడియా చిత్రాలు విడు దలవుతున్నాయి. ఆకట్టుకుంటాయన్న భారీ అంచనాల మధ్య ఇవి ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. విజయం సాధిస్తాయన్న నమ్మకాన్ని నిర్మాతలు, దర్శకులు వ్యక్తం చేస్తున్నారు.

ఓలీవుడ్‌కు రెండు సీజన్‌లు

రాష్ట్ర ప్రజలకు రొజ్జా, దసరా పెద్ద పండగలు. ఈ సమయంలో విడుదలయ్యే సినిమాలకు ఆదాయం బాగా వస్తుంది. రాష్ట్రంలో ఇండోర్ షూటింగ్‌కు స్టూడియోలు లేకపోవడంతో నిర్మాతలు హైదరా బాదు, ముంబయి, చెన్నై నగరాలకు వెళుతు న్నారు. మరోవైపు థియేటర్లు కూడా నామమా త్రమయ్యాయి. దీంతో చిత్ర నిర్మాణాల సంఖ్య తగ్గింది. గతేడాది రొజ్జా వేడుకల్లో ఒడియా సినిమాలు విడుదల కాలేదు. ఈ నేప థ్యంలో ఈ దసరా ఉత్సవాల్లో విడుదల పుతున్న చిత్రాలు ఓలీవుడ్ భవిత వ్యాన్ని నిర్ధారించనున్నాయి.

కర్మ

ప్రముఖ ఒడియా హీరో నటించిన కర్మ మాస్ చిత్రంగా భారీ బడ్జెట్‌తో నిర్మాణమైంది. దీనిపై అంచ నాలూ అదేరీతిలో ఉన్నాయి. అమీయపట్నాయక్ ప్రొడ క్షన్‌పై రూపొందించిన ఈ సినిమాకు జాతీయస్థాయిలో ప్రతీక్షా చిత్రానికి పురస్కారం అందుకున్న అనుపమ్ పట్నాయక్ దర్శకుడు. ఈ చిత్రంలో హీరో స్పెషల్ టాస్క్‌ఫోర్స్ అధికారిగా కనిపిస్తాడు. ఆయన సరసన సూర్యమయి నాయిక. ఆశిష్ ప్రధాన్ స్వరపరిచిన ఈ చిత్రం పాటలు అలరిస్తున్నాయి.

'దుర్గా'

యువ నిర్మాత కుమార్ ప్రీతం సాహు నిర్మించిన దుర్గా చిత్రానికి సురేష్ పట్నాయక్ దర్శకుడు. అభిజిత్ మజుందార్ బాణీలు కట్టారు. రాజ్‌రాజేష్, పూనం మిశ్ర, సరోజ్ పరిడ, పృథ్వీరాజ్ తదితరులు తారాగణం. దుర్గా చిత్రం కూడా మాస్ ప్రేక్షకులను అలరించడానికి వస్తోంది.

'విలన్'

ఆదిలక్ష్మీ ఎంటర్‌టైనర్ బ్యానర్‌పై తెరకెక్కిన విలన్ చిత్రానికి అరిందం సాహు నిర్మాత. కె.మురళీకృష్ణ ఈ యాక్షన్ చిత్రానికి దర్శకుడు. స్వరకర్త బాపు గోస్వామి. అర్ధేందు హీరోగా నటించారు. ఆయన సరసన తమన్నా నాయిక పాత్ర పోషించారు. ఉషశ్రీమిశ్ర, బొబి మిశ్ర తదితరులంతా నటించారు.

ఖోకా భయి తుమొ పయి

ఖోకా భయి తుమొ పయి (ఖోకా అన్నయ్య నీ కోసం) చిత్రం 'కుహు సినీఫ్లిక్స్' బ్యానర్‌పై తెరకెక్కింది. ప్రముఖ కొరియోగ్రాఫర్ గిరీష్ మహంతి ఈ చిత్ర దర్శ కుడు. నిర్మాత మిత్రభాను మహంతి నిర్మించి కథ సమ కూర్చారు. స్వరాజ్, లోకి మీనాక్షి నాయకానాయికలుగా నటించారు. మిత్రభాను స్వరపరిచిన పాటలకు హిట్ టాక్ వచ్చింది.

ఆశాభావంతో ఉన్నాం

'కర్మ' చిత్ర దర్శకుడు **అనుపమ్ పట్నాయక్** విలేక రులతో మాట్లాడుతూ... దసరా ఉత్సవాల్లో నాలుగు చిత్రాలు ఓకేసారి విడుదల కావడం ఓలీవుడ్‌కు పెద్ద పండగన్నారు. సినిమాలన్నీ ప్రేక్షకాదరణ పొందుతాయన్న ఆశాభావం ఉంద న్నారు. కర్మ భారీ బడ్జెట్ చిత్రమని, దీన్ని ఇతర భాషల్లో డబ్బింగ్ చేసి విడుదల చేయాలన్న ధ్యేయంతో ఉన్నామన్నారు.

(c) eenadu

అపూర్వ సమ్మేళనం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పర్లాఖెముండి పట్టణంలోని 167 ఏళ్ల చరిత్ర కలిగిన మహారాజ బాలుర ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో 1956, 2008లో చదువుకున్న విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారంతా నిర్ణయించారు. అనంతరం 32 మందితో కూడిన నూతన కార్యవర్గానికి ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా నృత్సింగ్ చరణ్ పట్నాయక్, ఉపాధ్యక్షుడు రామస్వామి తదితరులు ఎంపికయ్యారు. ప్రధానోపాధ్యాయులు మోనాలిసా దాస్, ఉపాధ్యాయులు డీ శ్రీరామ్మూర్తి, జగన్నాథ్ పట్నాయక్ ఉన్నారు.

హాజరైన పూర్వ విద్యార్థులు, ఎన్నికైనా అధ్యక్షుడు నృత్సింగ్ చరణ్ పట్నాయక్ తదితరులు

పెరండా కొండమీద ఆధార్‌కార్డులు, రేషను కార్డులతో గ్రామస్థులు

సంకేతాలకు కొండ ఎక్కాల్సిందే

గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుణుపురం సమితి చిన్నాసరి పంచాయతీలో పలు గ్రామాలకు సంకేతాలు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రేషను కార్డుల ద్వారా సరకులు తీసుకునేవారు సంకేతాలు అందిన ప్రాంతానికి వెళ్లి బయోమెట్రిక్ వేస్తున్నారు. దీని కోసం కొండలు ఎక్కాల్సి వస్తోంది. ఈ సమస్య పరిష్కారమయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కొరవడిన నిర్వహణ .. శిథిలస్థితిలో భవనం

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా ఎపదహండి సమితిలో 1918లో ఆంగ్లేయులు నిర్మించిన భవనం శిథిలావస్థకు చేరుకుంది. దీనికి 'ది హంటింగ్ హాల్' అని పేరు ఉంది. వేట అనంతరం ఇక్కడ విశ్రాంతి తీసుకునేందుకు ఈ భవనాన్ని నిర్మించారు. కాలక్రమేణా రాజకీయ నేతలు సమావేశాలు, భోజన కార్యక్రమాలకు వినియోగించేవారు. అయిదేళ్లుగా నిర్వహణ కొరవడడంతో శిథిలావస్థకు చేరుకుంది. స్థానికుల ఫిర్యాదు మేరకు మూడేళ్ల క్రితం భవన మరమ్మతులకు ప్రభుత్వం రూ.17లక్షలు మంజూరు చేసిందని అధికారులు ప్రకటించారు. పనులు ప్రారంభం కాలేదు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' బీడీవో చిత్తరంజన్ ప్రధాన్‌ను అడగ్గా పాలనాధికారి దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

భవనానం లోపలికి వెళ్లే ప్రధాన మార్గం

సమావేశంలో నాలుగు జిల్లాల జడ్పీ సభ్యులు

సమస్యలు పరిష్కరించండి

సిమిలిగుడ, న్యూస్‌టుడే: కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంతో అభివృద్ధి పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కొరాపుట్ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు సుస్మిత మెలక అన్నారు. బిజూ జనతాదళ్ పార్టీకి చెందిన జిల్లా పరిషత్ సభ్యుల సమావేశం దేవ్‌మాలి పర్వతంపై ఆదివారం జరిగింది. నవరంగపూర్, రాయగడ, మల్కాన్‌గిరితో జడ్పీ అధ్యక్షులతో పాటు నాలుగు జిల్లాల జడ్పీ సభ్యులు పాల్గొన్నారు. వివిధ సమస్యలపై చర్చించారు. బిజద పార్టీ పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు పనిచేయాలని అందరూ ప్రతిజ్ఞ చేశారు.



పూరీ శ్రీక్షేత్రం వెలుపల అమెరికా రాయబారి

శిల్ప కళారామం తిలకించిన ఎరిక్

గోపాలపూర్, న్యూస్‌టుడే: అమెరికా రాయబారి ఎరిక్ గర్సెట్టి రాష్ట్ర పర్యటనకు వచ్చారు. ఆదివారం కోణార్క్ సూర్యనారాయణ స్వామి ఆలయ పరిసరాల్లోని శిల్ప సంపదను తిలకించారు. దీనికి ముందుగా పూరీ శ్రీక్షేత్రం వెలుపల నుంచి పతితపావన స్వామి దర్శనం చేసుకున్న ఎరిక్ పరిక్రమణ మార్గం వీక్షించారు.

అభివృద్ధి పేరిట వినాశనం చేశారు: మోహన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: గత ప్రభుత్వం 25 ఏళ్ల పాలనలో అభివృద్ధి పేరిట వినాశనం చేసిందని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి అన్నారు. ఆదివారం జాజ్‌పూర్ జిల్లా ధర్మశాలలో బాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మోహన్ మాట్లాడుతూ... అమ్మలను గౌరవిస్తామన్న గత పాలకులు జాజ్‌పూర్‌లో సీతారాణి హత్య కేసులో బాధిత కుటుంబానికి న్యాయం చేశారా? అంటూ నిలదీశారు. ఈ జిల్లాలోని నగడాలో పౌష్టికాహార లోపంతో 15 మంది పిల్లలు మృతి చెందిన ఘటన జాతీయ స్థాయిలో రాష్ట్ర గౌరవం దిగజార్చిందన్నారు. గత ప్రభుత్వం హయంలో మహిళలపై అకృత్యాలు అనేక సార్లు జరిగినా నిందితులెవరికీ శిక్ష పడలేదన్నారు. స్మితారాని హత్యకేసుపై సమగ్ర దర్యాప్తు చేయిస్తామన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జాజ్‌పూర్ జిల్లాకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దీనికి ముందుగా ముఖ్యమంత్రి, ఇతర నేతలు ప్రధాని నరేంద్రమోదీ మనకీ బాత్ కార్యక్రమం విన్నారు.

బ్రహ్మపురలో మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బాజపా సేవా పక్షోత్సవాల్లో భాగంగా బ్రహ్మపుర శాసనసభ్యుడు కె.అనిల్‌కుమార్ నాయకత్వంలో ఆదివారం మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం జరిగింది. గాంధీనగర్‌లోని బ్రహ్మపుర ఎమ్మెల్యే, ఎంపీ కార్యాలయ సమీపాన ఛాయా సెలబ్రేషన్స్ ఆవరణలో ఇది ఏర్పాటైంది. శాసనసభ్యుడు, బాజపా నాయకులు జ్యోతిని వెలిగించి శిబిరాన్ని ప్రారంభించారు.

శిబిరంలో రక్తదానం చేస్తున్న దాతలు. చిత్రంలో బ్రహ్మపుర శాసనసభ్యుడు కె.అనిల్ కుమార్

విధుల్లో చేరిన నర్సింగ్ అధికారినులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: నర్సింగ్ అధికారినులు సమ్మె విరమించారు. శనివారం అర్ధరాత్రి నుంచి విధుల్లో చేరారు. దీనికి ముందుగా ఆరోగ్యశాఖ మంత్రి ముఖేష్ మహాలింగ భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో నర్సింగ్ సంఘం ప్రతినిధులతో చర్చించారు. వారి 10 డిమాండ్లు ప్రభుత్వం నెరవేరుస్తుందని హామీ ఇచ్చారు. దీంతో అయిదు రోజులుగా ఆసుపత్రుల్లో స్తంభించిన వైద్యసేవలు తిరిగి ప్రారంభమయ్యాయి.

సత్తా చాటిన బాలికలు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: ఒడిశా రాష్ట్ర ఈత సంఘం ఆధ్వర్యంలో ఖేలో ఇండియా జూనియర్ బాలికల ఈత పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. సంబల్‌పూర్‌లోని జేకే సాహు స్విమ్మింగ్‌పూల్‌లో జరిగిన పోటీలను సంబల్‌పూర్ ఎమ్మెల్యే జయనారాయణ మిశ్ర ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. నిర్వాహక సంఘం అధ్యక్షుడు ప్రదీప్‌కుమార్ పాఢి, సంబల్‌పూర్ పురపాలక సంఘం (ఎస్ఎంసీ) కమిషనర్ వేదభూషణ్, సాయ్ శిక్షణ కేంద్రం హాకీ శిక్షకుడు రాఖేష్‌కుమార్ సుఖ్‌దేవ్ తదితరులు పాల్గొన్నారు. రెండురోజులుగా నిర్వహిస్తున్న ఇందులో ఒడిశాతోపాటు బిహార్, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన జూనియర్ బాలికలు వివిధ అంశాల్లో పోటీ పడుతున్నారు. తొలిరోజు జరిపిన పది అంశాల్లో రాష్ట్ర బాలికలు ఏడు పసిడి పతకాలు సాధించారు. పద్దెనిమిదేళ్లలోపు విభాగంలో 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్, 200 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్, 200 మీటర వ్యక్తిగత మెడ్లీ అంశాల్లో దివ్యాంక్‌దివ్యజ్యోతి ప్రధాన్ మూడు పసిడి పతకాలు గెలుచుకున్నాడు. పదిహేనేళ్లలోపు విభాగంలో 100మీటర్ల ఫ్రీస్టయిల్‌లో చిన్మయి బెహరా పసిడి పతకం, 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్, 100 మీటర్ల మెడ్లీ అంశాల్లో ధానవిభౌమిక్ రెండు పసిడి పతకాలు కైవశం చేసుకున్నారు. 100 మీటర్ల బటర్‌ఫ్లైలో అర్పిత సామల్ ఒక పసిడి పతకం దక్కించుకుంది.

పతకాలతో బాలికలు, చిత్రంలో అతిథులు

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

గుణుపురం, పర్లాఖెముండి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో విద్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన వంట కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆ సంఘం సలహాదారులు, రాయగడ జిల్లా సీపీఐఎమ్ఎల్ లిబరేషన్ కార్యదర్శి తిరుపతి గమాంగ్ అన్నారు. ఆదివారం పద్మపురం సమితి జగమొండ కొండపై దక్షిణ ఒడిశా వంట కార్మికుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పలు డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. రాజేంద్ర మాఝి, పార్వతీ సబర, యశోదా సబర, ఇందిరా పాత్రో తదితరులు పాల్గొన్నారు. ● ప్రభుత్వ కార్యాలయాలోని పలు శాఖల్లో విధులు నిర్వర్తిస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గజపతి జిల్లా ప్రభుత్వ, ఇతర ఉద్యోగులు సంఘం అధ్యక్షుడు రాజీవ్ కుమార్ పాడి అన్నారు. ఆదివారం పట్టణంలోని విశ్వనాథ కల్యాణ మండపంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 15వ తేదీ లోపు సమస్య పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. కార్యదర్శి పంకజ్ కుమార్ పట్నాయక్, ఉపాధ్యక్షుడు జక్సన్ లిమ్మ, సంతోష్ కుమార్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు రాజీవ్ కుమార్ పాడి ఇతరులు

చదరంగం పోటీలు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల విభాగం సహకారంతో ప్రొఫెషనల్ చదరంగం శిక్షణ సంస్థ (ప్రొచెస్టా) ఆధ్వర్యంలో శనివారం చదరంగం పోటీలు నిర్వహించారు. భువనేశ్వర్‌లోని నయాపల్లిలో ప్రొచెస్టా భవనంలో నిర్వహించిన ఈ పోటీలను రాష్ట్ర క్రీడాశాఖ అదనపు కార్యదర్శి బీకే స్వయిన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. సంస్థ నిర్వాహకుడు స్వయాంసు సత్యప్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల క్రీడాకారులు పాల్గొన్నారు.

రాష్ట్ర కబడ్డీలో గంజాంకు ద్వితీయస్థానం

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: సుందర్‌గఢ్‌లో ఆదివారం జరిగిన రాష్ట్ర పాఠశాలల అండర్-17 బాలబాలికల కబడ్డీ పోటీల్లో గంజాం జిల్లా పాఠశాలల ఇరు జట్లు ద్వితీయ స్థానంలో నిలిచాయి. ఇందులో బాలుర విభాగం తుదిపోరులో పూరీ జట్టు గంజాం జట్టును ఓడించింది. బాలికల విభాగంలో సంబల్‌పూర్ జట్టు గంజాం జట్టుపై గెలుపొందింది. గంజాం జిల్లా శారీరక విద్యాధికారి భగీరథ స్వయిన్ సాయంత్రం ఈ వివరాలు తెలిపారు.

గంజాం పాఠశాలల జట్ల బాలబాలికలు: చిత్రంలో పీఈటీలు

అభివృద్ధి పేరిట వినాశనం చేశారు: మోహన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: గత ప్రభుత్వం 25 ఏళ్ల పాలనలో అభివృద్ధి పేరిట వినాశనం చేసిందని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి అన్నారు. ఆదివారం జాజ్‌పూర్ జిల్లా ధర్మశాలలో బాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మోహన్ మాట్లాడుతూ... అమ్మలను గౌరవిస్తామన్న గత పాలకులు జాజ్‌పూర్‌లో సీతారాణి హత్య కేసులో బాధిత కుటుంబానికి న్యాయం చేశారా? అంటూ నిలదీశారు. ఈ జిల్లాలోని నగడాలో పౌష్టికాహార లోపంతో 15 మంది పిల్లలు మృతి చెందిన ఘటన జాతీయ స్థాయిలో రాష్ట్ర గౌరవం దిగజార్చిందన్నారు. గత ప్రభుత్వం హయంలో మహిళలపై అకృత్యాలు అనేక సార్లు జరిగినా నిందితులెవరికీ శిక్ష పడలేదన్నారు. స్మితారాని హత్యకేసుపై సమగ్ర దర్యాప్తు చేయిస్తామన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జాజ్‌పూర్ జిల్లాకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దీనికి ముందుగా ముఖ్యమంత్రి, ఇతర నేతలు ప్రధాని నరేంద్రమోదీ మనకీ బాత్ కార్యక్రమం విన్నారు.

ఉచిత కంటి పరీక్షలు

గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడజిల్లా గుణుపురం సమితిలో తొమ్మిది పంచాయతీల్లోని పీఎమ్‌జన్‌మన్ కార్యక్రమం కింద ఆయా విద్యాలయాల్లో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఆదివారం సమితిలోని కెరబా ఆశ్రమ ఉన్నత విద్యాలయంలో విద్యార్థులకు పరీక్షించి అయిదుగురికి కంటి అద్దాలు అందించారు. వైద్యులు రవీంద్ర కుమార్ సాహు, సిబ్బంది ఉన్నారు. ● లంజియా సవర ప్రాంతాల్లో ప్రజలు పీఎమ్ జన్‌మన్ కార్యక్రమాల గురించి అవగాహన పెంచుకోవాలని లంజియాసవర అభివృద్ధి సంస్థ స్వతంత్ర అధికారి అసిమా రావు తెలిపారు. కెరబా ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఈ మేరకు మాట్లాడారు. ఎంపీ ప్రతినిధి, తొలనా పంచాయతీ సర్పంచి సంగీతా సబర ఇతర అధికారులు పాల్గొన్నారు.

కెరబా ఉన్నత విద్యాలయంలో పీఎమ్ జన్‌మన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎల్ఎస్‌డీపీ ఎస్‌ఓ అసిమా రావు తదితరులు

అలరించిన జిల్లా స్థాయి బాలల సాహిత్యోత్సవాలు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాయగడ యూజీఎంఏటీ కాన్ఫరెన్స్ హాలులో శనివారం రాత్రి జరిగిన జిల్లాస్థాయి బాలల సాహిత్యోత్సవాలు అలరించాయి. శాసనసభ్యుడు అప్పలస్వామి కడ్రక్ ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నారులోల్ దాగి ఉన్న వివిధ కళలకు మరింత పదును పెట్టేందుకు ఇలాంటి వేదికలు చక్కగా దోహదపడతాయన్నారు. చిన్నారులకు పద్యరచన, కథ చెప్పడం, నాటకం, నృత్యం, చిత్రలేఖనం తదితర అంశాల్లో పోటీలు జరిగాయి. ప్రతిభ కనబరిచిన చిన్నారులకు అతిథుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. జిల్లా అదనపు పాలనాధికారి భాస్కర్ చంద్ర రౌయిత, దుష్మంత్ కుమార్ మహంతి, శక్తి పాణిగ్రాహి తదితరులు పాల్గొన్నారు.

విజేతలుగా నిలిచిన చిన్నారులతో అతిథులు, నిర్వాహకులు

వినతుల స్వీకరణ కార్యక్రమం రద్దు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఈ నెల 30వ తేదీ సోమవారం ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి వినతుల స్వీకరణ (గ్రీవెన్స్ సెల్) కార్యక్రమంలో పాల్గొనరు. ఆయన ఝార్ఖండ్ పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని రద్దు చేశారు.

విజిలెన్స్‌కు చిక్కిన ఇంజినీరు

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా కుంద్ర సమితిలో లంచం తీసుకుంటూండగా నిఘా విభాగం అధికారులకు ప్రభుత్వ ఇంజినీర్ చిక్కాడు. ఘుమర పంచాయతీకి చెందిన లబ్ధిదారుడు ప్రభుత్వం పథకం కింద గోశాల నిర్మించేందుకు రూ.1.13లక్షలు మంజూరైంది. లబ్ధిదారుడు స్థలంలో కొలతలు ప్రక్రియ పూర్తి కాగానే బిల్లు పాస్ చేస్తామని ఇంజినీర్ **భానుమతిటుడు** తెలిపారు. బుధవారం ఈ ప్రక్రియ పూర్తికావడంతో బిల్లు పాస్ చేయాలంటే రూ. 5 వేలు ఇవ్వాలని ఇంజినీర్ డిమాండ్ చేశారు. బాధితుడు నిఘా అధికారులను ఆశ్రయించగా, శనివారం రాత్రి టుడు లంచం తీసుకుంటుండగా అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు.

వరద బాధితులకు సహాయం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ జతిన్ మిత్ర స్మృతి రక్షా కమిటీ తూర్పు మిడ్నాపూర్ జిల్లా వరద ప్రభావిత ప్రాంతమైన పంచుకురాలో గోవింద్‌పూర్ గ్రామానికి వెళ్లి వరద బాధితులకు శనివారం సహాయం అందించారు. అటుకులు, బిస్కెట్ ప్యాకట్లు, బెల్లం, నీటిసీసాలు, ఇతర సరుకులు బాధితులకు అందజేశారు.

అందజేస్తున్న సరకులు

అమ్మవారి విగ్రహాలకు తుది మెరుగులు

జయపురం, న్యూస్‌టుడే: దుర్గాదేవి నవరాత్రులు గురువారం నుంచి ప్రారంభం కావడంతో పట్టణంలో వివిధ ప్రాంతాల్లో అమ్మవార్లు ముస్తాబవుతున్నారు. కళాకారులు చక్కటి నైపుణ్యంతో భారీ విగ్రహాలను సిద్ధం చేస్తున్నారు.

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రతో రోగాల బారిన పడకుండా ఉంటామని వక్తలు అన్నారు. సాయిప్రియ నగర్ సంక్షేమ ట్రస్ట్‌సభ్యులు ఆదివారం స్థానికంగా స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాల్లో వ్యర్థాలు, పిచ్చిమొక్కలను తొలగించారు. ట్రస్ట్ అధ్యక్షుడు నందకిషోర్ చౌదరి నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.

నడక ఆరోగ్యానికి మంచిది

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ప్రతి రోజు నడవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని ప్రభుత్వ విశ్రాంత వైద్యుడు, సాయిప్రియ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు సురేష్‌కుమార్ అన్నారు. క్లబ్ సభ్యులతో కలిసి నడక ప్రయోజనాలను తెలియజేస్తూ ఆదివారం చైతన్య ర్యాలీని నిర్వహించారు. ఎల్.చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని నిర్వహిస్తున్న క్లబ్ సభ్యులు

విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గుసాని సమితి అర్ సీతాపురం వద్దనున్న సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. రిజిస్ట్రార్ అనిత పాత్ర విశ్వవిద్యాలయంలో ఉన్నటువంటి కోర్సులు, విధానాలు వాటి ప్రాధాన్యతను వివరించారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు ఎక్కువగా అవకాశం లభిస్తున్నాయని అన్నారు. విశ్వవిద్యాలయం పరిపాలనా నిర్దేశకుడు దుర్గా పాడి, కులపతి ప్రజ్ఞా పాణి, ఉపకులపతి ప్రపుల్ల పండా, ప్రాంగణ ఎంపికల విభాగ అధిపతి కామేశ్వరరావు, జనరల్ మేనేజర్ శాసనం ఫల్గుణ రావు తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తి ఉండాలి

గుణుపురం, న్యూస్‌టుడే: దేశంలో ప్రతి పౌరుడు దేశ భక్తి కలిగి ఉండాలని, మన దేశంలో ఉత్పత్తి అయిన వస్తువులనే వాడాలని రాయగడ జిల్లా బాజపా నాయకులు వై.గణపతి అన్నారు. ఆదివారం గుణుపురం బంగళా ప్రాంగణంలో మన్‌కీ బాత్(మనస్సులో మాట) కార్యక్రమాన్ని నిర్వహించారు. బాజపా నాయకులు అమర్ సాహు, బాలాజీ పాణిగ్రాహి, పృథ్వీరాజ్ పాఢి, గోపాలకృష్ణ దేవ పాత్రో తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న వైద్యులు ఆశా కార్యకర్తలు

వ్యాయామంతో గుండె జబ్బులు దూరం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: ప్రస్తుత కాలంలో వృద్ధులే కాకుండా యువత గుండె జబ్బుల బారిన పడుతున్నారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, బత్తిడి దీనికి ప్రధాన కారణమని వైద్యులు రజత్ శెఠి అన్నారు. ఆదివారం ప్రపంచ హృదయ దినోత్సవాని గుసాని సమితి బాగుసలలో నిర్వహించారు. అనంతరం ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేపట్టారు. ప్రజా ఆరోగ్య అధికారిని మమత పాడి తదితరులు పాల్గొన్నారు.

ఆందని తాగునీరు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమ మిడ్నాపూర్ జిల్లా ఘటాల్‌లో అనేక ప్రాంతాలు వరద నీటిలోనే ఉన్నాయి. వరద బాధితులు తాగునీటి కోసం అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారు. చూట్టూ నీరున్నా తాగడానికి వీలు లేకుండా పోయింది. దీంతో దూర ప్రాంతాలకు వెళ్లి బిందెలతో మోసుకొస్తున్నారు.

బిందెలతో నీటిని మోసుకెళ్తున్న మహిళలు

అమ్మవారిని దర్శించుకున్న పీజీవీఆర్ నాయుడు చిత్రంలో కొండబాబు

అమ్మ సన్నిధిలో విశాఖ ఎమ్మెల్యే

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఉత్కలాంధ్ర ఇలవేల్పుగా పూజలందుకుంటున్న మజ్జి గౌరి అమ్మవారిని విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు (గణ బాబు) ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక బాజపా నేత, ట్రక్కు యాజమానుల సంఘం అధ్యక్షుడు వై. వెంకటేశ్వర రావు (కొండబాబు) ఆయనకు పుష్ప గుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు.

గల్లంతైన మహిళ మృతదేహం లభ్యం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: నదిలో గల్లంతైన మహిళ మృతదేహం 24 గంటల అనంతరం బయటపడింది. పాడువా పోలీసులు అందించిన వివరాల ప్రకారం బడెల్ గ్రామానికి చెందిన రాధ కోర (35) శనివారం ఉదయం పాతాళి నదికి స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి మునిగిపోయింది. కుటుంబ సభ్యుల సమాచారంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టగా ఆదివారం మృత దేహం దొరికింది. అనంతరం శవపరీక్షకు తరలించారు. తహసీల్దారు అనాది చరణ్ సాహు బాధిత కుటుంబానికి రెడ్ క్రాస్ సహాయ నిధి కింద రూ.10 వేల అందజేశారు.

చిరు వ్యాపారిపైకి దూసుకెళ్లిన మృత్యువు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: రహదారి పక్కన పూలు, కొబ్బరి కాయలు తదితర పూజా సామగ్రి విక్రయిస్తూ కుటుంబానికి అండగా నిలుస్తున్న ఓ చిరు వ్యాపారిని కారు రూపంలో మృత్యువు కబళించింది. టౌన్ ఠాణా పరిధిలోని బెజ్జిపురం మెయిన్ రోడ్డులో సంతోషిమాత మందిరం సమీపాన రహదారి పక్కన కొబ్బరికాయలు, పూలు విక్రయిస్తున్న మహిళా వ్యాపారిపై ఆదివారం ఓ కారు అదుపుతప్పి దూసుకెళ్లింది. దీంతో ఆమె సంఘటనా స్థలంలోనే మృతిచెందింది. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. బ్రహ్మపుర టౌన్, ట్రాఫిక్ ఠాణా పోలీసులు చేరుకుని మృతదేహాన్ని పరీక్షా కేంద్రానికి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారు చోదకుడ్ని అదుపులోకి తీసుకుని, దర్యాప్తు చేపట్టారు. మృతురాలు గంజాం జిల్లా గొళంత్రా ఠాణా పరిధిలోని ప్రాంతానికి చెందిగా ప్రాథమికంగా తెలిసింది.

చోరీ కేసును ఛేదించిన పోలీసులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనాల చోరీల నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఎస్పీ సునీల్ మహంతి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 27వ తేదీ అర్ధరాత్రి ఫారెస్ట్ కూడలి వద్ద ఎస్సై లక్ష్మణ్ బెహరా పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ద్విచక్రవాహనంపై వేగంగా వస్తున్నా యువకుడిని ఆపి తనిఖీలు చేశారు. సంబంధించిన నంబరు ప్లేటు లేకపోవడంతో పాటు సరైన పత్రాలు లేవు. నిందితుడిని విచారించగా వివిధ ప్రాంతాల్లో ద్విచక్రవాహనాలు చోరీ చేసినట్లు తేలింది. 19 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. చోరీ చేసిన వ్యక్తి శ్రీకాకుళం జిల్లా పలాసలోని పెదంచలా గ్రామానికి చెందిన రామిరి రఘునందన్ (29) అని పోలీసులు తెలిపారు. రఘునందన్‌ను న్యాయాస్థానానికి తరలించారు. ఎస్ డీపీవో మాధవ నంద నాయక్, ఠాణా అధికారి ప్రశాంత్ భూపతి, సిబ్బంది ఉన్నారు.

పోలీసుల అదుపులో ద్విచక్ర వాహనాలు

దుస్తుల పంపిణీ

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సిమిలిగుడకు చెందిన లీవ్ ఫర్ అదర్స్ సంస్థ, కొరాపుట్ నియోజకవర్గం భాజపా మహిళా విభాగం ఆధ్వర్యంలో బిలాయిగుడలో ఆదివారం సేవా కార్యక్రమం జరిగింది. గ్రామానికి చెందిన నిరుపేద పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు. ఆ సంస్థ అధ్యక్షురాలు స్నిగ్ధ రాణి మిశ్రా, చిత్తరంజన్ మిశ్రా, కున్ని దండ సేనా, సునీత తదితరులు పాల్గొన్నారు. ● సునాబెడకు చెందిన జాగృతి, శాశ్వత మహిళా మహా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. పోలీసు క్యాంప్, డిపి క్యాంప్, రాధాకృష్ణ మందిరం, జగన్నాథ్ విద్యా పీఠం తదితర ప్రాంతాల్లో వ్యర్థాలు తొలగించారు. కౌన్సిలర్ స్వర్ణ ప్రభ పట్నాయక్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.

మానవ ఆహారం... వానరులకు హానికరం

జయపురం, న్యూస్‌టుడే: ప్రస్తుతం ప్రతి ఒక్కరూ జంతువులను అపారంగా ప్రేమిస్తున్నారు. వాటికి వివిధ ఆహార అలవాట్లు నేర్పిస్తున్నారు. దీంతో వాటి ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతోంది. కొరాపుట్, జయపురం ఘాటి రహదారిపై, పాత్రపుట్ వంతెనపై ఎక్కువగా ఉంటాయి. ప్రయాణికులు ఇచ్చిన ఆహారపదార్థలు తినడంతో అటవిలో దొరికే పండ్లు , ఆకులు తినడం మానేశాయని, రహదారులపై వేచి ఉండడంతో ప్రమాదాల బారిన పడి మృతి చెందుతున్నాయని రేంజర్ సచ్చిదానంద్ పరిడా తెలిపారు. దసరా తర్వాత వాటిని అడవిలో విడిచిపెడతామని ఎవరూ ఆహారపదార్థలు ఇవ్వదని అన్నారు.

EENADU eClassifieds

REAL ESTATE

JOBS

PLOT FOR SALE

వైజాగ్ సువర్ణభూమి వారి అనకాపల్లి, కొండ్యాం, బోగాపురం లేఅవుట్‌లలో సువర్

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో అధికారుల మధ్య సమన్వయలోపంతో చేసిన పనుల్లో అభివృద్ధి మాటదేవుడెరుగు.. ఉన్నవాటిని ధ్వంసం చేస్తుండటంతో పట్టణవాసులంతా అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆహ్లాదకరంగా అభివృద్ధి చేయాల్సిన ముత్యాలమ్మకోనేరు, నెహ్రూ పార్కులో వరదనీరు వదిలే క్రమంలో మురుగునీటిని వదలటంతో కోనేరు కలుషితమై ఇవేం పనులురా అంటూ పలువురు శాపనార్థాలు పెడుతున్నారు. – న్యూస్‌టుడే, పలాస, కాశీబుగ్గ

నెహ్రూ పార్కులో ధ్వంసమైన దారిలోనే నడస్తున్న పాదచారులు

ఉద్యానం ధ్వంసం..

ఆహ్లాదమన్నారు.. అధ్వానం చేశారు..

మురుగునీరుతో దుర్వాసన..

జంటపట్టణాలకు ప్రధానంగా ఆహ్లాదం పంచే ముత్యాలమ్మకోనేరు, నెహ్రూ పార్కులో ఉదయం సాయంత్రం వేళ వందలాది మంది పాదచారులు కాలిబాట కోసం వస్తుంటారు. పురపాలక సంఘంలో ఏళ్లుగా రూ.కోట్లు ఖర్చు చేస్తూ ఉద్యానాన్ని అభివృద్ధి చేస్తూ వచ్చారు. అప్పట్లో పార్కు చుట్టూ ప్రహరీ, కాలిబాట పనులు చేపట్టడంతో ప్రతీరోజు సందర్శకుల తాకిడితో ఆహ్లాదంగా ఉండేది. అభివృద్ధి పేరిట ఉన్న వాటిని ధ్వంసం చేసి కొత్తగా ప్రహరీగోడ నిర్మించి దాన్ని సగంలోనే ఆపేయడంతో ఆ ప్రాంతం రాత్రివేళ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా తయారైంది. పార్కు చుట్టూ పర్యవేక్షణ ఉండేలా ఏర్పాట్లు చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు.

ముత్యాలమ్మకోనేరులో నీటి సామర్థ్యం లేకపోవటంతో ఇటీవల కురిసిన వర్షం నీటిని చెరువులోకి మళ్లించేందుకు అధికారులు పనులు చేపట్టారు. పొక్లెయిన్‌తో పెద్దపెద్దగా గుంతలు తవ్వటంతో ఆ ప్రాంతంలో నిర్మాణం చేసిన కాలిబాట ధ్వంసమైంది. వరదనీరు బదులుగా జంటపట్టణాలకు చెందిన మురుగునీరు చేరటంతో చెరువు నల్లగా మారి కలుషితంగా తయారైంది. చెరువులోకి జంటపట్టణాల్లోని ప్లాస్టిక్ డబ్బాలు, చెత్త చేరుతుండటంతో దుర్వాసన వస్తోందని పాదచారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం వేళ పార్కులో చీకటి పడితే మలుపు వద్ద ఎటు వంటి హెచ్చరిక బోర్డులు, దీపాలు సైతం లేకపోవటంతో ఆ ప్రాంతం నిర్మానుష్యంగా మారుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి కాలిబాట మరమ్మతులు, చెరువులో మురుగునీటిని తొలగించాలని కోరుతున్నారు.

మురుగునీటితో కలుషితమైన ముత్యాలమ్మకోనేరు

పరిశీలిస్తాం..

ఇటీవల కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్నా. ముత్యాలమ్మ కోనేరు, నెహ్రూపార్కులను అధికారులతో వచ్చి పరిశీలిస్తా. కాలిబాట ధ్వంసం చేసిన వారితో పనులు జరిగేలా చర్యలు తీసుకుంటాం.

– ఎన్.రామారావు, కమిషనర్, పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం

రంజిత్ టుడుపై ప్రధాని ప్రశంసలు

సంతాళీభాషకు డిజిటలైజేషన్‌తో గుర్తింపు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మయూర్‌భంజ్‌కు చెందిన ఆది వాసీ యువకుడు రంజిత్ టుడును ప్రధాని నరేంద్రమోదీ ప్రశంసించారు. ఆదివారం 114వ 'మన్‌కీబాత్' (మనసులో మాట) ఆకాశవాణి కార్యక్రమంలో మాట్లాడుతూ... గిరిజనం ఎక్కువగా మాట్లాడే సంతాళీభాష పాశ్చ్యం దశదిశలా చాటిన రంజిత్ అభినందనీయుడని చెప్పారు.

డిజిటల్ బోర్డులో సంతాళీ భాష రూపకర్త రంజిత్ టుడు

సంతాళీ భాషకు డిజిటలైజేషన్ చేయడానికి ఆయన పడిన తపన గురించి వివరించారు. ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా సంతాళీ భాష (లిపి) ఎక్కించి అందరికీ పంచి ప్రత్యేక గుర్తింపు తెచ్చినందుకు ఆనందంగా ఉందన్నారు.

చరవాణితో...

మయూర్‌భంజ్‌కి చెందిన రంజిత్ 2014లో మొబైల్ ఫోన్ ద్వారా సంతాళీ భాషకు లిపి రూపొందించారు. ఇంతవరకు 11 వేల అంశాలపై (ఆర్టికల్స్) ఈ గిరిజన భాషలో రచించి డిజిటలైజేషన్ చేశారు. మయూర్‌భంజ్ జిల్లా జోషిపూర్ రెవెన్యూ శాఖలో ఏఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న ఆయన గిరిజనం మన్ననలందుకున్నారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో సంతాళీతెగ ప్రజలున్నారు.

ఏఐఆర్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రధాని మోదీ

పడవెక్కితేనే.. పంట ఇంటికి చేరేది!

బలిజిపేట మండలంలోని నూకలవాడ రైతులకు వేగావతి నదికి మరోవైపు సాగు భూములు ఉన్నాయి. కానీ నదిపై వంతెన లేకపోవడంతో ఏటా పంటల సమయంలో ఉత్పత్తులు గ్రామానికి తీసుకువచ్చేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సుమారు 9 నెలల పాటు నదిలో ప్రవాహం ఉంటుందని, రాకపోకలకు అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. కనీసం కాజ్‌వే అయినా నిర్మించాలని కోరుతున్నారు. దీనిపై మండల పరిషత్తు కార్యాలయ ఏవో భానుమూర్తి వద్ద ప్రస్తావించగా.. విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

– న్యూస్‌టుడే, బలిజిపేట

రోడ్డు ప్రమాదం.. రెండిళ్లలో విషాదం

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: చర్చిలో ప్రార్థనలు చేసేందుకు ఓ పాస్టరు భార్యతో కలిసి ఇంటి నుంచి బయలుదేరారు. దూర ప్రాంతం నుంచి వచ్చిన స్నేహితుడికి ప్రకృతి అందాలు చూపించాలని మరో యువకుడు ద్విచక్ర వాహనంతో బయటకు వచ్చాడు. ప్రమాదవశాత్తూ వీరి వాహనాలు ఢీకొట్టుకోవడంతో ఇద్దరు మృతి చెందారు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి నీలకంఠాపురం ఎస్సై నీలకంఠరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

కురుపాం మండలంలోని ఆగంగూడ గ్రామానికి చెందిన బిడ్డిక దుర్గారావు (49) పాస్టరుగా చేస్తున్నారు. దొంబిడి గ్రామంలోని విశ్వవాణి చర్చిలో సేవలు అందిస్తున్నారు. ఈయన భార్య యేమిరి అంగన్వాడీ టీచరుగా పని చేస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులున్నారు.

ఘటనా స్థలంలో ద్విచక్ర వాహనం

బి.దుర్గారావు, బి.శ్రీను (పాతచిత్రాలు)

భార్యాభర్తలు కలిసి ద్విచక్రవాహనంపై చర్చికి వెళ్తున్నారు. ఇదే సమయంలో తిత్తిరి నుంచి ఆవిరిమానుగూడకు చెందిన బిడ్డిక శ్రీను (22), స్నేహితుడు కలిసి ద్విచక్రవాహనంపై ఎదురుగా వస్తున్నారు. బల్లేరుగూడ కూడలి వద్ద ఈ రెండు వాహనాలు ఢీకొన్నాయి. దుర్గారావు, శ్రీనుకు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. మిగిలిన ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను మొండెంఖల్లు పీహెచ్‌సీకి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం భద్రగిరి ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నీలకంఠరావు తెలిపారు.

తల్లికి అండగా ఉంటూ..

ఆవిరిమానుగూడకు చెందిన బిడ్డిక శ్రీను తండ్రి గతంలో మృతి చెందారు. దీంతో తల్లికి అండగా ఉంటూ గ్రామంలోనే వ్యవసాయం చేస్తున్నాడు. సీతంపేట మండలంలోని మండ గ్రామానికి చెందిన స్నేహితుడు ఆవిరిమానుగూడ వచ్చాడు. ఇద్దరూ ఇద్దరూ కలిసి తిత్తిరి గ్రామానికి వెళ్లారు. శ్రీను మృతి విషయం తెలుసుకున్న తల్లి గుండెలవిసేలా రోదిస్తున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని నీలకంఠాపురం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలకు చెందిన ఎం. వరుణ్ సందేశ్, ఎ.దివాన్ హ్యాండ్ బాల్ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల గుమ్మలక్ష్మీపురం మండలం కొత్తగూడ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో రాణించారు. గుంటూరులో రాష్ట్రస్థాయి పోటీలు ఉంటాయని ప్రధానోపాధ్యాయుడు ఎ.గోవిందరావు, పీడీ పి.చంద్రమోహన్ తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

నరసన్నపేట నియోజకవర్గంలో కొందరు ఆధ్యాత్మికత బాటలో నడుస్తూ శేష జీవితాన్ని ఆనందంగా గడుపుతున్నారు. లక్షలాది రూపాయలు సొంత నిధులు వెచ్చించి గ్రామాల్లో ఆలయాలు నిర్మించి పది మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. – న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం, జలుమూరు, పోలాకి

గొటివాడలో సంజీవ్ దంపతులు ఏర్పాటు చేసిన సత్యనారాయణస్వామి గుడి

ఆధ్యాత్మిక బాటలో సాగుతున్నారు..!

గ్రామాల్లో సొంత నిధులతో ఆలయాల నిర్మాణం

ముద్దాడపేటలో సూర్యనారాయణ నిర్మించిన ఎండల మల్లేశ్వరాలయం

ముద్దాడపేటలో విశ్రాంత ఉద్యోగి

నరసన్నపేట మండలం ముద్దాడపేట గ్రామానికి చెందిన ధర్మాన సూర్యనారాయణ విశ్రాంత రైల్వే ఉద్యోగి. పదవీ విరమణ అనంతరం నిరాదరణకు గురైన ఎండల మల్లేశ్వర ఆలయ పునరుద్ధరణకు నడుం బిగించారు. సమీపంలోని మొయ్యివానిపేట గ్రామ రైతు వద్ద కొంత స్థలాన్ని వితరణగా అందుకొని రూ.2 లక్షలకు పైగా తన సొంత నిధులతో 2008లో ఆలయం నిర్మించారు. గుడి ఆవరణలో బావి నిర్మించడంతో పాటు విద్యుత్తు సౌకర్యం కల్పించి అర్చకుడిని ఏర్పాటు చేసి ఆయనకు ఉపాధి కల్పించారు. కోమర్తి గ్రామానికి చెందిన ఉంగటి రాజుతో కలసి పోలాకి కాలువపై వంతెన ఏర్పాటు చేసి, ఇటీవల దానిపై రూ.30 వేలు నిధులు వెచ్చించి సీసీ రోడ్డు నిర్మించారు. ఆలయంలో వినాయక, పార్వతీ, సుబ్రహ్మణ్యస్వామి, నందీశ్వరుల విగ్రహాలను ప్రతిష్ఠించారు. గ్రామంలోని విద్యార్థుల సౌకర్యార్థం బల్లలు, నోటు పుస్తకాలు, పెన్నులు సమకూర్చి దాతృత్వం చాటుకున్నారు.

కోటి రూపాయిలతో..

జలుమూరు మండలంలోని గొటివాడ గ్రామానికి చెందిన సోమినేని సంజీవ్, సింహాచలం దంపతులు సొంత ఆస్తిని విక్రయించి సత్యనారాయణస్వామి ఆలయాన్ని సుమారు కోటి రూపాయలతో నిర్మించారు. ముఖ్యమైన పర్వదినాలు, భీష్మ, కార్తిక ఏకాదశి రోజుల్లో వ్రతాలు నిర్వహిస్తున్నారు. 'ఇష్ట దైవమైన సత్యనారాయణ స్వామి వ్రతం చేసేందుకు ఏటా బొడ్డపాడులో జరిగే ఉత్సవాలకు వెళ్లే వాళ్లమని, సంతానం లేదని, అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా స్వామి కలలో కనిపించడంతో ఆలయ నిర్మాణం చేపట్టామని' సంజీవ్, సింహాచలం దంపతులు చెబుతున్నారు.

ఎకరా పొలం కొనుగోలు చేసి

పోలాకి మండలం కిల్లిబుచ్చెన్నపేట గ్రామానికి చెందిన కె.తిరుమల తేజ సుమారు 12 లక్షల రూపాయిల సొంత నిధులు వినియోగించి ఎకరం పొలం కొనుగోలు చేశారు. దానిలో ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేసి, 2008లో చినజీయర్‌స్వామి చేతుల మీదుగా వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. గుడి నిర్మాణంతో గ్రామస్థులతో పాటు పరిసర ప్రాంతాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

– న్యూస్‌టుడే, గుజరాతీపేట (శ్రీకాకుళం)

..ఓ వైపు మారుతున్న ఆహారపు అలవాట్లు.. చెడు వ్యసనాలు.. మరో వైపు క్షణం తీరిక లేని జీవితం.. మానసిక ఒత్తిళ్లు.. ఇవన్నీ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.. చిన్న వయసులోనే గుండె సంబంధిత రుగ్మతలతో ఆసుపత్రుల బాట పట్టిస్తున్నాయి. కొవిడ్ అనంతరం గుండె పోటు బాధితుల సంఖ్య మరింత పెరిగింది. ముందుగా గుర్తించకుండా చాలా మంది ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. జిల్లాలోనూ బాధితుల సంఖ్యల రోజురోజుకీ అధికమవుతోంది. ఈ పరిస్థితిపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..

- పలాసకు చెందిన 29 ఏళ్ల ఓ యువకుడు ఒంట్లో నలతగా అనిపించినా నిర్లక్ష్యం చేశారు. గుండె నొప్పి లక్షణాలు కనిపించినా పట్టించుకోలేదు. ఉన్నట్టుండి ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినా ప్రాణాలు దక్కలేదు.

- శ్రీకాకుళం నగరానికి చెందిన 21 ఏళ్ల యువకుడికి గుండె మంట వచ్చింది. రెండు రోజుల పాటు అవే లక్షణాలు వచ్చినా సాధారణ గ్యాస్ట్రిక్ మంటగా భావించి నిర్లక్ష్యం చేశారు. అర్ధరాత్రి సమయంలో ఒక్కసారిగా గుండె నొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. యువకుడే కదా గుండె నొప్పి రాదనే నిర్లక్ష్యం ప్రాణం మీదకు వచ్చింది.

లయ తప్పుతోంది..!

చిన్న వయసులోనే స్టెంట్లు, శస్త్రచికిత్సలు

ఆర్థికంగా కుదేలవుతున్న కుటుంబాలు

జీవనశైలిలో మార్పులే గుండెపోటుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ముఖ్యంగా యువతలో గుండె సమస్యల బాధితులు పెరుగుతున్నారు. జిల్లాలోని నగరాలు, పట్టణాలతో పాటు గ్రామాల్లోనూ అందరి ఆహారపు అలవాట్లు మారిపోయాయి. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు జంక్, ఫాస్ట్‌ఫుడ్స్, మాంసాహారం, మసాలా కూరలు, బిర్యానీలు ఎక్కువగా తింటున్నారు. వాటి వల్ల శరీరంలో కొవ్వుశాతం పెరిగిపోయి ఆయాసం, నీరసం, ఇతర సమస్యలకు కారణమవుతోంది. ఫలితంగా గుండె పనితీరు మందగిస్తోంది. దీనికి ఒత్తిడి, మానసిక ఆందోళన, రక్తపోటు, మధుమేహం వంటివి తోడై గుండెకు రక్తం సరఫరా చేసే నాళాలపై ప్రభావం పడి కుప్పకూలిపోతున్నారు.

సాధారణంగా గుండె సంబధిత సమస్యలు 50 ఏళ్ల దాటిన, వయసు మళ్లిన వారికి వస్తాయనే అపోహలో చాలమంది యువత ఉన్నారు. దీంతో ఆరోగ్యంపై దృష్టిసారించడం లేదు. గుండెల్లో మంట వచ్చినా, నలతగా అనిపించినా అది సాధారణ సమస్యగా భావిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కొన్నిసార్లు అవి గుండెపోటుకు దారి తీసి ప్రాణాల మీదకు తెస్తున్నాయి. ప్రస్తుత కాలంలో అన్నివయసుల వారూ అప్రమత్తంగా ఉండాలని గుండె సమస్యల లక్షణాలపై అవగాహన పెంచుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

కొంప ముంచుతున్న నిర్లక్ష్యం..

సర్వజనాసుపత్రిలో ప్రత్యేక విభాగమేదీ..?

జిల్లా జనాభా సుమారుగా 28 లక్షలు. అందుబాటులో ఉన్న హృద్రోగ నిపుణులు మాత్రం పది మందిలోపే ఉన్నారు. ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో అసలు హృద్రోగ విభాగమే లేదు. గుండె పోటుతో వచ్చే వారికి ప్రాథమిక వైద్యం చేసి కేజీహెచ్, ఇతర ఆసుపత్రులకు పంపించేస్తున్నారు. దీంతో పలువురు మార్గం మధ్యలోనే ప్రాణాలు కోల్పోయిన ఘటనలూ లెక్కలేనన్ని ఉన్నాయి.



తగినంత నిద్ర అవసరం.. ప్రస్తుతం రోజుల్లో విద్యార్థులు, ఉద్యోగులు అంతా ఒత్తిడికి గురవుతున్నారు. అందుకే ఎక్కువ మంది హృద్రోగాల బారిన పడుతున్నారు. ఏమైనా లక్షణాలు గుర్తిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి. రోజూ నడక, వ్యాయామంతో పాటు ధ్యానం, యోగా అలవాటు చేసుకోవాలి. తగినంత నిద్రపోవాలి.

– డాక్టర్ కిల్లి సతీష్, వైద్య నిపుణుడు, కిమ్స్ ఆసుపత్రి

క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి...

ఇటీవల యువత గుండె సంబంధిత వ్యాధులతో ఎక్కువగా బాధపడుతున్నారు. జంక్‌ఫుడ్ తీసుకుంటూ.. వ్యాయామం లేకుండా ఉద్యోగాలతో కాలం గడిపేయడం గుండెపోటుకు కారణంగా మారుతోంది. సకాలంలో గుర్తిస్తే స్టెంట్ వేసి ఆరోగ్యం కాపాడుకోవచ్చు. లేదంటే ప్రమాదమే. హృద్రోగ లక్షణాలతో బాధపడే వారు ఏడాదికి ఒకసారి, వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత చికిత్స పొందుతున్నవారు ఆరు నెలలకోసారి క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి.

– డాక్టర్ బుడుమూరు అన్నాజీరావు, హృద్రోగ నిపుణుడు, మెడికవర్ ఆసుపత్రి

జీవనశైలిలో మార్పు అవసరం.

. 18 నుంచి 45 ఏళ్ల లోపువారు ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ముందుగా జీవన శైలిని మార్చుకోవాలి. బయట దొరికే ఆహార పదార్థాలను వీలైనంత వరకు దూరం పెట్టాలి. మద్యం, పొగాకు వంటివీ గుండె కండరాలపై ప్రభావం చూపుతాయి. నూనె తక్కువగా ఉన్న పదార్థాలు తినడం ఉత్తమం. వ్యాయామం దినచర్యలో భాగం చేసుకోవాలి.

– డాక్టర్ బరాటం సాయితేజ, వైద్య నిపుణుడు, జెమ్స్ ఆసుపత్రి

జిల్లాలో ఆరోగ్యశ్రీ కింద గుండె వ్యాధులతో చికిత్స పొందిన వారి వివరాలిలా..

ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని కేసులు వందల సంఖ్యలో ఉంటున్నాయి.

అక్టోబర్ 3 నుంచి దసరా ఉత్సవాలు

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట మండలం దారిమల్లిలోని మల్లెమ్మ తల్లి దసరా నవరాత్రి మహోత్సవాలు అక్టోబర్ 3 నుంచి 12 వరకు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ప్రతి రోజు ప్రత్యేక పూజలు, వినోద కార్యక్రమాలు, నృత్య పోటీలు నిర్వహిస్తామన్నారు. ఇందులో పాల్గొనే బృందాలు ప్రవేశ రుసుం రూ.500 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఫోన్ నంబర్లు 63000 07300, 96527 70425, 78935 34384లకు సంప్రదించాలన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వీరఘట్టం, న్యూస్‌టుడే: వీరఘట్టం జడ్పీ ఉన్నత పాఠశాలలో 1992 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయంగా కలుసుకున్నారు. 32 సంవత్సరాల తర్వాత ఒకేవేదిక వద్దకు చేరుకొని గతంలోని జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. చదువు నేర్పిన ఉపాధ్యాయులను స్మరించుకొని, తర గతి గదిలో పదనిసలు గుర్తుకు తెచ్చుకొని ఆనందంగా గడిపారు. వివిధ వృత్తుల్లో స్థిరపడిన వీరంతా ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఆత్మీయాభిమానాలు చాటుకున్నారు.

1992 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు

అల్లుకున్న ప్రమాదం..

ఇచ్ఛాపురం పురపాలకసంఘ పరిధిలోని రత్తకన్న క్వారీరోడ్డు సమీపంలో విద్యుత్తు తీగలకు పనికిరాని మొక్కల పొదలు అల్లుకుని ప్రమాదకరంగా ఉన్నాయి. వర్షాలకు విద్యుదాఘాతం జరిగి ప్రమాదం తలెత్తే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వాటిని తొలగించాలని కోరుతున్నారు. ఈ సమస్యను పరిష్కరిస్తామని, ప్రమాదాన్ని నివారిస్తామని విద్యుత్తు ఉపకేంద్ర ఏఈ గోవిందరావు తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

శుద్ధ జలం అందించండయ్యా..

గత తెదేపా ప్రభుత్వ హయాంలో కంచిలి మండలంలో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ సుజల శుద్ధజల కేంద్రాలు ప్రస్తుతం నిరుపయోగంగా మారడంతో ప్రజలకు ఇక్కట్లు తప్పడంలేదు. వైకాపా ప్రభుత్వం వీటి నిర్వహణపై శ్రద్ధ చూపకపోవడంతో క్రమంగా ఈ కేంద్రాలు మూలకు చేరాయి. కిడ్నీ బాధితులు పెరుగుతుండటంతో శుద్ధజలం వాడకం పెరిగింది. అధికారులు స్పందించి శుద్ధమైన నీటిని అందించాలని స్థానికులు కోరుతున్నారు. ఆర్.డబ్ల్యూ.ఎస్ జేఈ మోహన్ మాట్లాడతూ.. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. అనుమతులు వచ్చిన వెంటనే శుద్ధ జల కేంద్రాలను వినియోగంలోకి తెస్తామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

పెచ్చులూడి.. భద్రత కొరవడి!

పజ్రపుకొత్తూరు మండల తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. భవనం పైకప్పు నుంచి పెచ్చులూడుతున్నాయి. గోడలు బీటలువారి ప్రమాదకరంగా తయారయ్యాయి. గది తలుపులు, కిటికీలకు చెదలు పడుతున్నాయి. కంప్యూటర్లు, దస్త్రాలకు భద్రత లేకుండా పోయే పరిస్థితి ఏర్పడిందని ఉద్యోగులు వాపోతున్నారు. నూతన భవనాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని తహసీల్దార్ పి.బాల తెలిపారు.

– న్యూస్‌టుడే, పజ్రపుకొత్తూరు

అధ్వాన దారి

ఇచ్ఛాపురం 15వ వార్డు పరిధి సంతపేట వద్ద ఉన్న కాలనీలో సగం వరకే సీసీ రోడ్డు నిర్మించి వదిలేయటంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. పాత జాతీయరహదారిని కలుపుతూ.. నివాస ప్రాంతాలు ఉన్న వరకూ రోడ్డును పొడిగించాలని కోరుతున్నారు. చిన్నపాటి వర్షానికే నడవటానికి సైతం వీలు లేకుండా పోతుందని వాపోతున్నారు. నిధులు, ప్రతిపాదనల మేరకు ఈ సమస్యను పరిష్కరిస్తామని ఏఈ కామేశ్వరరావు తెలిపారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

సౌర ఫలకాల ఏర్పాటుకు ముందుకు రావాలి

పార్వతీపురం, న్యూస్‌టుడే: సౌరశక్తితో విద్యుత్తు ఉత్పత్తి చేసి గృహ అవసరాలకు వినియోగిస్తే లబ్ధిదారులకు లాభాలతో పాటు ప్రభుత్వానికి ఖర్చులు తగ్గుతాయని కలెక్టరు శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. సూర్యఘర్ పథకాన్ని వినియోగించేందుకు ప్రజలు ముందుకు రావాలని ఆదివారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. సౌర విద్యుత్తుతో కర్బన పదార్థాల వినియోగం తగ్గి పర్యావరణానికి మంచి జరుగుతుందన్నారు. జిల్లాలో వసతి గృహాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలకు ఈ పథకం ప్రయోజనాలు అందేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు.

విద్యుత్తు సమస్యలపై దృష్టి

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో విద్యుత్తు వినియోగదారుల సమస్యలను పరిష్కరించడం, సరఫరాలో నాణ్యతను పెంచడమే లక్ష్యంగా పని చేయాలని ట్రాన్సుకో ఎస్ఈ చలపతిరావుకు కలెక్టరు శ్యామ్‌ప్రసాద్ సూచించారు. జిల్లా ఎస్ఈగా నియమితులైన చలపతిరావు ఆదివారం కలెక్టరును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

(c) eenadu